నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 15 జూన్ 2024 పేజీలు 16


## గోదాగోకులంలో రాష్ట్ర మంత్రి టీజీ.భరత్ ప్రత్యేక పూజలు



టీజీ భరత్‌దంపతులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

## మంత్రులకు శాఖలు

- ఫరూక్‌కు న్యాయశాఖ-మైనార్టీ, సంక్షేమం
- బిసికి ఆర్‌అండ్‌బి -మౌళిక వసతులు,పెట్టుబడులు
- నియోజకవర్గానికి చేరుకున్న మంత్రి ఫరూక్
- నేడు బనగానపల్లెకు బిసి రాక


ఫరూక్‌ను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

**నంద్యాల,మేజర్‌న్యూస్ బ్యూరో :**రాష్ట్ర ప్రభుత్వం మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి శాఖలను కేటాయించింది. నంద్యాల జిల్లా నుంచి ఫరూక్,బిసి జనార్ధన్‌రెడ్డిలు మంత్రలుగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం పాఠకులకు విధితమే. శుక్రవారం మంత్రులకు శాఖలను కేటాయించింది. ఫరూక్‌కు న్యాయశాఖతోపాటు మైనార్టీ,సంక్షేమం, బిసి జనార్ధన్‌రెడ్డికి ఆర్ అండ్ బితోపాటు మౌళిక వసతులు, పెట్టుబడులను కేటాయించింది.మంత్రి ఫరూక్ శుక్రవారం రాత్రి నంద్యాలకు చేరుకున్నారు. బిసి జనార్ధన్ రెడ్డి శనివారం మిగతా 2లో

- మాయబజారులా ఊహించుకోవద్దు
- సమస్యలను ,అభివృద్ధిని వన్ బై వన్ చేస్తాం
- గుజరాత్ తరహాలో పరిశ్రమలు తెచ్చేందుకు కృషి
- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్

# జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం





**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని, గుజరాత్ తరహాలో పరిశ్రమలు తెచ్చి రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, కామర్స్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ అన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరణ అనంతరం కర్నూలుకు శుక్ర వారం మొదటిసారి వచ్చారు.ఈ సంద ర్భంగా ఆయననుకర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు,ఎమ్మెల్సీ బీటీనా యుడు,ఎమ్మెల్యేలులు కేఈ శ్యామ్ బాబు, బొగ్గుల దస్తగిరి, డాక్టర్ పార్ధసా రధి వాల్మీకి,డాక్టర్ ఆలూరు ఇంఛార్జ్ వీరభద్రగౌడ్, మిగతా 2లో



### రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా

## చర్యలు చేపట్టండి

- జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :**రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.సృజన ప్రభుత్వాసు పత్రి అధికారులకు, రెడ్‌క్రాస్ సొసైటీ అధికారులకు సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆవరణలో శుక్రవారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఇండియన్ మిగతా 2లో


మెమోంటోలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

### ఆస్తుల కోసం పాకులాట..

## విద్యార్థుల జీవితాలతో ఆట


సిమెంట్ నగర్ ఎయిడెడ్ పాఠశాల దృశ్యం

**కర్నూలు, సూర్యప్రతినిధి:** బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ గ్రామంలోని ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు విద్యాభ్యాసం అడ్డకత్తెరలో ఇరుకుంది ఈ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులను గత ప్రభుత్వం విడుదల చేసిన జీవోల మిగతా 6లో

- సిమెంట్‌నగర్ ఎయిడెడ్ పాఠశాల భవిష్యత్తు ఆగమ్యగోచరం
- అడ్డకత్తెరలో చిన్నారుల విద్యాభ్యాసం

### బక్రీద్ పండుగను

## శాంతియుతంగా చేసుకోవాలి

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** ఈనెల 17వ తేదీన బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు మతసామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలతో శాంతియుత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ముస్లిం సోదరులు బక్రీదు పండుగను మిగతా 2లో


శాంతియుత కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్పీ

## గోదాగోకులంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రత్యేక పూజలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

కర్నూలు శివారులోని గోదాగోకులం శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో ఆంధ్రరాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఆహార శుద్ధి మంత్రి టీజీ భరత్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, వివిధ ధార్మిక సంస్థ అధినేతలు, భక్తబృందాలు అధిక సంఖ్యలో విచ్చేసి టీజీ భరత్‌కు శుభాకాంక్షలు తెలిపా రు. మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో పండితులు స్వాగతం పలికారు. ఆలయ కమిటీ టీజీ భరత్, శ్రీమతి టీజీ శిల్ప దంపతులను ఘనంగా స్వాగతించింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ మారం నాగరాజుగుప్త, గోదాగోకులం సభ్యులు డాక్టర్ తల్లం సత్యనారాయణరావు, ఇల్లూరు రామయ్య, వేముల రవిప్రకాష్, ఇటికాల పుల్లయ్య, తలుపుల శ్రీనాథ్, పెరుమాళ్ బాలసుధాకర్, డివి రమణ, వేముల జనార్ధన, పాలాది సుబ్రమణ్యం, సంఘ హరిప్రకాష్, ఎర్రనాగు సాయిబాబా, మహిళా బృందం, ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్, సిటీకేబుల్ మహేష్, తుమ్మేపల్లి శ్రీనివాసరావు, ఆవోపా రత్నప్రసాద్, భూమా క్రిష్ణమోహన్, నాగోజీరావు, లింగం అమోఘ్, శివారెడ్డి, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## బక్రీదు పండుగను శాంతియుతంగా చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

శాంతియుతంగా ఆనందోత్సవాలతో నిర్వహించుకుని మత సామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. నంద్యాల జామియా మసీదు, నూనెపల్లె జామియా మసీదు, ప్రతి ఈద్గా దగ్గర పారిశుధ్య చర్యలు ముమ్మరం చేయడంతో పాటు అవసరమైన మేరకు నీటి సదుపాయాన్ని కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈనెల 17వ తేదీ ఉదయం 11గంటల వరకు సంబంధిత ప్రార్ధనా పరిసర ప్రాంతాలలో చెత్త కుండీ వాహనాలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జంతువధశాలల్లో వచ్చే వేస్ట్‌ను దూరంగా చేరవేసేం దుకు ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలలో జంతువుల రవాణా నియంత్రణకు చర్యలు తీసుకో వాలని ఉప రవాణాధికారిని కలెక్టర్ ఆదేశించారు. జంతువధశాలల వద్ద అవసరమైన మేరకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు. జిల్లా ఎస్పీపి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా మతపరమైన సున్నితమైన ప్రాంతమని ఎలాంటి అల్లర్లు, గొడవలకు తావివ్వ కుండా ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అన్ని ముఖ్యమైన కూడలి ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్‌కు ఎస్పీ తెలిపారు. ఈసమావేశంలో డీఆర్వో పద్మజ, నంద్యాల ఆర్‌డీఓ మల్లికార్జునరెడ్డి, కమిషనర్ నిరంజన్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ మురళీకృష్ణ, పీస్ కమిటీ సభ్యులు అబ్దుల్ కలాం, అబులైజ్ అక్బర్ బాషా, ప్రహ్లాద తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా

# చర్యలు చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో, వైద్య, ఆరోగ్య శాఖ వారితో కలిసి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ రక్తదాన దినోత్సవం చాలా ముఖ్యమైన రోజు అన్నారు. ఆరోజున రక్తదానం గురించి ఎంతోమందికి అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. యువతీ, యువకులు అందరూ రక్తదానం మీద ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలన్నారు. చాలామంది యువతీ, యువకులకు రక్తదానం మీద అవగాహన లేకపోవడం, కొన్ని అపోహం ఉండటం రక్తదానం చేసేందుకు వెనుకాడుతున్నారన్నారు. అటువంటి అపోహలు ను విడనాడి రక్తదానం చేసి రక్తదాతలుగా ఉండటంతోపాటు ఇతరులకు జీవితాన్ని ఇచ్చిన వారు కూడా అవుతారన్నారు. రక్తదానం చేయడం వల్ల మనిషి ప్రాణాన్ని కాపాడటంతోపాటు ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లమవుతానే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నా రు. అనంతరం రక్తదాన కార్యక్రమాన్ని ప్రోత్సహించిన వారికి కలెక్టర్‌మెమోంటోలు అందజేశా రు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో ప్రవీణ్‌కుమార్, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, అదనపు డీఎంహెచ్‌వో భాస్కర్, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు జిల్లా బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్‌రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, కమిటీ మెంబర్లు అరుణ, మధుసూదన్, ప్రభాకర్‌రెడ్డి, నరసింహ, బీమాశంకర్‌రెడ్డి, బాబురాజు, కెవి.సుబ్బారెడ్డి , మీనాక్షి, సెక్రటరీ వెంకటకృష్ణుడు, మెడికల్ ఆఫీసర్లు కుమారస్వామిరెడ్డి, రామచంద్రరావు, జిల్లా కో–ఆర్డినేటర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

# జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)





ఎమ్మెల్సీ బీటీనాయుడు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా టీడీపీ కార్యాలయంలో టీజీ భరత్ నాయకులు, కార్యకర్తల్లో సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు తెలుగుదేశం పార్టీకి కట్టడం కట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నా రు. జిల్లాకు వచ్చిన తనకు వరుణదేవుడు ఆశీర్వదించడని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తగా తనకు అవగాహన ఉందని, దానిని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌లు తనకు పరిశ్రమల శాఖమంత్రి గా అవకాశం కల్పించారన్నారు. ఇండియాలో పరిశ్రమలు అంటే గుజ రాత్‌లో పెడతారని, కారణం అక్కడ పాలకుల ముందుచూపు నిదర్శన మని, ఆ తరహాలోనే పరిశ్రమలను ప్రోత్సహించి జిల్లాను ముందుకు తీసుకెళ్తామన్నారు. జిల్లాలో పరిశ్రమలు పెడితే ఎంతో అభివృద్ధి చెందుతుందని, పారిశ్రామికవేత్తలతో మాట్లాడి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించ డంలో విఫలమైందన్నారు. కర్నూలు నుంచి విజయవాడకు విమాన సర్వీసులు నడిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసె సింగ్ యూనిట్లు నెలకొల్పి రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో తీర్చిది ద్దేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. మాయబజారులా ఎవరూ ఊహించుకోవద్దని, వన్‌టైమ్ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. టీడీపీ కార్యాలయం తమకు దేవాలయమని, అందుకే జిల్లాకు వచ్చిన వెంటనే కార్యాలయానికి వచ్చామన్నారు. గుండ్రేవుల, వేదవతి వంటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ సహచర మంత్రులు, ఎమ్మెల్యేల తో కలిసి కృషి చేస్తానని తన విజయానికి కృషి చేసి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీనాయుడు, జిల్లా అధ్యక్షుడు తిక్కారె డ్డి, రాష్ట్ర టీడీపీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు టీజీ భరత్‌ను సన్మానించారు.

**టీజీ భరత్‌కు ఘనస్వాగతం :**

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌కు టీడీపీ శ్రేణులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. మంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం హైదరాబాద్ నుంచి కర్నూలుకు వచ్చిన టీజీ భరత్‌ను కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్సీ బీటీనాయుడు, ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్‌బాబు, బొగ్గుల దస్తగిరి, డాక్టర్ పార్థసారధి వాల్మీకి, ఎమ్మెల్సీ బీటీనాయుడు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, టీడీపీ రాష్ట్ర నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లులు ఘనస్వాగతం పలికారు. పట్టణంలోని సెయింట్ జోసెఫ్ కళాశాల నుంచి వందలాదిమంది కార్యకర్తల నినాదాల మధ్య ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయం, గాంధీనగర్, రాజ్‌విహార్ సర్కిల్ మీదుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ర్యాలీ నిర్వహించారు. మధ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు. వర్షం పడుతున్నా అభిమానులు, శ్రేణుల కోలాహలం మధ్య టీజీ భరత్ ర్యాలీ కొనసాగింది.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేయడం పట్ల నిర నిరుద్యోగులు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని అందుకు గాను శుక్రవారం ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయం దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ ని నిలబెట్టు కోవడంతో చంద్రబాబు కు ప్రజలు నిరుద్యోగులు జేజేలు పలుకుతున్నారని అన్నారు. రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మూడో సంతకం 4వేలకు పెన్షన్ పెంపు. నాలుగో సంతకం అన్నా క్యాంటీన్ ఏర్పాటు, ఐదో సంతకం నైపుణ్యగణన పై సం తకాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మం డల కన్వీనర్ నజీర్సాహెబ్, తిరుపతయ్యానాయుడు, రమేష్నాయుడు, బేతాలబడేసా, రామాంజినేయులు, నూరహ్మద్, రఫీ, పక్కుద్దీన్, భారతం రహంతుల్లా టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో రక్తదాతలే నిజమైన దేవుళ్ళు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:**

రక్తాన్ని రాళ్ళ నుండి, చెట్ల నుండి, ఆకుల నుండి సేకరించలేమని, రక్తాన్ని ఒక్క సాటి మనిషి నుండే సేకరించగలమని, కావున ఆపద సమయంలో రక్తాన్ని దానం చేసే వారు నిజమైన దేవుళ్ళని కర్నూలు సర్వజన ఆసుపత్రి సూపరింటెంట్ ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ ప్రవీణ్‌కుమార్, అనంతపురం మానవత రక్తదాతల సంస్థ వ్యవస్థాపకులు తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, కెవి సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కెవి.సుబ్బారెడ్డిలు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా కర్నూలు సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రక్తదానంలో ఉత్తమ సేవలు చేస్తున్న డోన్ పట్టణానికి చెందిన స్ఫూర్తి సేవా సమితి సభ్యులకు ఉత్తమ సేవా రత్న అవార్డుని అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సేవా సమితీ అధ్యక్షులు స్ఫూర్తి మధుని, సంస్థ సభ్యులను అతిథులు అభినందించారు. స్ఫూర్తి సేవా సమితీ తరపున రక్తం కావాలని అడిగిన వెంటనే స్వచ్ఛందముగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు, రక్తదానం విషయంలో కృషి చేస్తున్న స్ఫూర్తి సేవా సమితీ సభ్యులకు, ప్రతి ఒక్కరికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాము, అంజియాదవ్, మోహన్‌రెడ్డి, నారాయణ స్వామి, అరవింద్, ప్రణీత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులకు శాఖలు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గానికి రానున్నారు. బిసి జనార్ధన్‌రెడ్డి రాక సందర్భంగా టీడీపీ శ్రేణు లు భారీగా ఘన స్వాగతం ఏర్పాట్లు చేస్తున్నారు. ముందుగా ఆయన ఆర్‌ఎస్ రంగాపురంలోని మద్దిలేటి స్వామిని దర్శించుకొని సాయంత్రం 4 గంటల సమయంలో నియోజకవర్గంలోని గోర్లగుట్ట – గోవిందిన్నె వద్ద స్వాగత ఏర్పాట్లు



ఫరూక్‌తో తులసిరెడ్డి

చేశారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ఆత్మకూరు ఎమ్మెల్యే ఏరాసు ప్రతాప్‌రెడ్డి న్యాయశాఖ మంత్రిగా పని చేశారు. రెండవసారి నంద్యాల జిల్లాలోని నంద్యాల ఎమ్మెల్యే ఫరూక్‌కు న్యాయశాఖ దక్కింది. బనగానపల్లె నుంచి రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన బిసి జనార్ధన్‌రెడ్డికి కీలకమైన రోడ్లు, భవనాల శాఖతోపాటు పెట్టుబడులు, మౌలిక వసతులు దక్కింది. ఈ నెల 12న మంత్రు లుగా ఇద్దరు ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి తిరుపతి వెంకటేశ్వరస్వామిని ముఖ్యమంత్రి హోదాలో దర్శనం చేసుకొని శుక్రవారం అమరావతికి చేరుకున్నారు. మధ్యాహ్నం మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో ఎన్నడు లేని విధంగా నంద్యాల జిల్లాకు రెండు మంత్రి పదవులు దక్కాయి. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం క్లీన్ స్వీప్ చేసింది. 7 అసెంబ్లీ స్థానాలతోపాటు నంద్యాల పార్లమెంట్‌ను తెలుగుదేశం కైవసం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. సుమారు 20 ఏళ్ళ తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లాపై తెలుగుదేశం పార్టీ పట్టు సాధించింది. కర్నూలు పార్లమెంట్‌లో రెండు స్థానాలను కోల్పోయింది. అక్కడి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున గెలుపొందిన నలుగురిలో ఒక్కరైన టిజి భరత్‌కు పరిశ్రమలు, వాణిజ్యంతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖలను కేటాయించింది. ఫరూక్‌కు నంద్యాలలోని టీడీపీ కార్యాలయానికి రాత్రి చేరుకోవడంతో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఆయనను అభినందించారు.



టీడీపీ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఫరూక్

కేంద్రం, రాష్ట్రంలో

# ఎన్‌డీయే కూటమి అధికారంలోకి రావడం పట్ల హర్షం

## – కౌతాళం పట్టణాధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



కౌతాళం టీడీపీ పట్టణాధ్యక్షులు కాశీ విశ్వనాథ్ దనిని కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కేంద్రం, రాష్ట్రంలో ఎన్‌డీయే కూటమి అధికారంలోకి రావడం పట్ల కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం టీడీపీ కౌతాళం పట్టణాధ్యక్షులు కాశీ విశ్వనాథ్ దనిని టీడీపీ కౌతాళం పట్టణ ఎస్సీ సెల్ కార్యకర్తలు బావిగడ్డ వెంకటేష్, చిన్న, గిడ్డయ్య, రాము, మోష యంకన్న తదితరులు కలిశారు. ఆయనకు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త, నాయకుడు శ్రమించేలా కాశీ విశ్వనాథ్ ఎంతో కృషి చేశారన్నారు. ఆయన సేవలు మరువలేనివని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌతాళం పట్టణాధ్యక్షుడు కాశీ విశ్వనాథ్ దని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం, పట్టణాలు, మండలాలు, గ్రామాలు అన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన చెప్పారు.

# జిల్లా, మహిళా కారాగారాలు సందర్శన



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగర శివారులోని పంచలింగాల వద్ద ఉన్న జిల్లా, మహిళా కారాగాలను శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి సందర్శించారు. జిల్లా, మహిళా జైలును సందర్శించి అక్కడున్న ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందిస్తున్న భోజన సదుపాయాలను స్వయం పరిశీలించి పర్యవేక్షించారు. ఖైదీలకు ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, న్యాయవాదులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, పారా లీగల్ వాలంటీర్ వరలక్ష్మి, జైలు పర్యవేక్షణ అధికారులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కల సాగుపై

# రైతులకు అవగాహన కల్పించాలి



అవగాహన కల్పిస్తున్న ఏపీడీ పక్కీరప్ప

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు పండ్ల మొక్కల సాగుపై అవగాహన కల్పించాలని పత్తికొండ డివిజన్ డ్వామా ప్రాజక్టు అసిస్టెంట్ డైరెక్టర్ పక్కీరప్ప ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. శుక్రవారం తుగ్గలిలో పండ్ల మొక్కల సాగుపై ఉపాధి హామీ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ పక్కీరప్ప మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో ఈ ఏడాది 600 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు సాగు చేసే రైతులకు మూడేళ్లపాటు పెట్టుబడి 100శాతం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏపీవో రామక్రిష్ణ, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్లు గంగన్న, రత్నం, నారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రదీప్, రాజశేఖర్, రామక్రిష్ణ, చంద్రశేఖర్, రామాంజి పాల్గొన్నారు.

# వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని మన వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన టీజీ భరత్ కర్నూలు జిల్లాకు మొట్టమొదటిసారిగా వస్తున్న ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కర్నూలు జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ ప్రెసిడెంట్ క్రిష్టఫర్, జోషి, శ్రీకర్, గుడిపల్లి సుందర్, సుజయ్ పాల్గొన్నారు.




# ఎల్లార్తి దర్గాలో వివాదం

★ దర్గా ఈఓ అబ్దుల్ రెహమాన్‌పై దాడి.. పోలీసులకు ఫిర్యాదు చేసిన ఈఓ

★ దర్గాల పరిధిలో విచారణ చేసిన వక్ఫ్‌బోర్డు అధికారులు, పోలీసులు



దాడిలో గాయపడిన ఈఓ అబ్దుల్ రెహమాన్

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో ఉన్న హజరత్ శేక్షావలి,హజరత్ షాషావలితాతల దర్గాల పరిధిలోఈఓ అబ్దుల్ రెహమాన్,గ్రామానికి చెందిన మల్లికార్జున వ్యక్తుల మధ్య శుక్రవారం వివాదం జరిగింది.ఆ సమయంలో ఈఓ అబ్దుల్ రెహమాన్‌పై దాడికి పాల్పడ్డారు.తాతల దర్గాలు వక్ఫ్‌బోర్డు శాఖల ఆధీనంలో నిర్వహణ జరుగుతున్నాయి. గతంలో మాదిరిగా దర్గాల నిర్వహణకు ఈ నెల 21వ తేదీ శుక్రవారం వక్ఫ్‌బోర్డు విజయవాడ సిఈఓ కార్యాలయంలో టెండర్‌ను నిర్వహిస్తున్నట్లు అధికారులు ఇప్పటికే ప్రకటించారు.ఆ మేరకు దర్గా పరిధిలో కొన్ని భవనాలు ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్నాయని ఈఓ వాటిని ఆధీనం చేసుకోవాలని జిల్లా అధికారుల సమక్షంలో ప్రయత్నం చేశారు.అవి దర్గాకు సంబంధించినవి కాదని మా స్వంత భవనాలని అందుకు డాక్యుమెంట్లు ఉన్నాయని మల్లికార్జున అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆ విషయంలో వారి మధ్య వాగ్వివాదం జరిగింది.ఆ సమయంలో ఈఓపై దాడి జరిగింది.గాయ పడిన ఈఓ హొళగుంద పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.మల్లికార్జునతో పాటు దాదాపు 20 మంది కర్రలతో రాళ్లతో నాపై దాడి చేసి నన్ను చంపడానికి ప్రయత్నించారని ఈఓ విలేకరుల ముందు చెప్పారు.చేతికి మోకాళ్లకు వీపుకు గాయాలు అయ్యాయి.తీవ్రంగా గాయపడిన ఈఓను చికిత్స నిమిత్తంఆదోని ఆస్పత్రికి తరలించారు.ఈ విషయంపై జిల్లా వెల్ఫేర్ అధికారి సురేష్ ఖన్నా,వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్లు,ఎస్ఐ పెద్దయ్యనాయుడు దర్గాల పరిధిలో విచారించారు.మల్లికార్జున వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించారు.ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.



విచారణ చేసిన వక్ఫ్‌బోర్డు అధికారులు,పోలీసుల దృశ్యం

# చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

## రూ. 18 లక్షలు విలువ చేసే బంగారు నగలు స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ షర్ఫుద్దీన్ తదితరులు

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని దొర్నిపాడు మండలం డబ్బ్యా కొత్తపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ కేసులో లక్షణ యోగేశ్వర్ రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి 18 లక్షలు రూపాయలు విలువచేసే బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డి.ఎస్.పి షేక్ షర్ఫుద్దీన్ తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని రూరల్ సిఐ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ డబ్బ్యా కొత్తపల్లి గ్రామానికి చెందిన భూమా సందీప్ రెడ్డి, భూమా బ్రహ్మానంద రెడ్డి లు వాహనం డ్రైవర్ గా పనిచేస్తూ ఈ చోరీకి పాల్పడినట్లు తెలిపారు. రెండు పర్యాయాలు యోగేశ్వర్ రెడ్డి మారుతాళాలతో ఇంటిలోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారన్నారు. ఈ కేసులో సందీప్ రెడ్డి పిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి ఈరోజు ఉదయం ఆళ్లగడ్డ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద నిందితుడిని అరెస్ట్ చేసి 18,2000/-విలువైన డైమండ్, బంగారు నగలు, 50వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. చాకచక్యంగా కేసును చేదించిన రూరల్ సీఐ హనుమంత నాయక్, దొర్నిపాడు ఎస్ఐ సురేష్ సిబ్బందిని ఆయన అభినందించారు.

వ్యవసాయ విద్యలో రాణించాలి..

# రైతు అభ్యున్నతికి పాటు పడాలి




వ్యవసాయ కళాశాలలో మాట్లాడుతున్న ఏడీఆర్,

**మహానంది, మేజర్‌న్యూస్:** వ్యవసాయ విద్యలో రాణిస్తూ రైతు అభ్యున్నతికి పాటుపడాలని ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ సరళమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది ఆచార్య ఎన్‌జీరంగ వ్యవసాయ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కళాశాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ విద్యకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రతిఒక్క విద్యార్థి తాను అభ్యసిస్తున్న విద్యలో రాణిస్తూ రైతు శ్రేయస్సుపై పలు ప్రయోగాలను చేస్తూ రైతుకు తోడుగా ఉండాలన్నారు. నూతన వంగడాలపై అహర్నిశలు కృషి చేయాలన్నారు. వ్యవసాయ డిగ్రీకి వివిధ రంగాల్లో కూడా రాణించే అవకాశం ఉందని ప్రతిఒక్కరు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఇటు కళాశాలకు అటు తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్.విజయభాస్కర్, ఫరీదా, శ్రీనివాస రెడ్డి, మల్లు శ్రీనివాసరెడ్డి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



వ్యవసాయ కళాశాలలో పాల్గొన్న విద్యార్థులు

సూర్య



# పంచ పథకాల అమలుపై హర్షం

- అవ్వ,తాతల కళ్లలో వెల్లివిరిసిన ఆనందం, నిరుద్యోగుల ఆశయాలకు ఊపిరి
- నెరవేరిన రైతన్నల పట్టు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకాలు చేయడంతో మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షయుడు నందిపాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నందిపాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నిండా మునిగిపోయిన నిరుద్యోగులు టీడీపీ ప్రభుత్వం రాగానే వారి ఆశయాలకు ఊపిరి పోస్తూ మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారన్నారు. అవ్వ,తాతలకు ప్రతి నెల రూ.4,000ల పింఛన్ అందజేయనున్నారు. ల్యాండ్ ఆక్టింగ్ చట్టం తీసుకొచ్చి మోసం చేయాలనుకున్న జీవోలను రద్దు చేసి రైతులకు అండగా నిలిచారని వైఎస్ జగన్ ప్రభుత్వంలో ధ్వంసమైన అన్న క్యాంటిన్లను తిరిగి ప్రారంభించడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా స్కిల్ సెన్సెస్ దస్త్రాలపై సంతకం చేసి పంచ పథకాలు అమలు చేశారని తెలిపారు. అనంతరం నిరుద్యోగులు, వికలాంగులు, రైతులతో ప్రభుత్వం వల్ల జరిగే సంక్షేమ లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వరరెడ్డి, జి.సి.పాలెం చిన్న లింగారెడ్డి, భరధ్వాజశర్మ, జాకీర్‌ఖాన్, కృష్ణారెడ్డి, డిష్ రామలింగం, నందయ్య, లింగాపురం పరశురాం, శింగవరం కలాం, సర్పంచ్ పెద్దెనేని పెద్దన్న, సిద్ధయ్య, కొత్తురయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫించన్లపెంపుపై హర్షం వ్యక్తం చేస్తున్న వికలాంగులు, టిడీపీ నాయకులు

## జగనన్న వెంటే మా పయనం



వైఎస్ జగన్‌తో ఎస్వీ దంపతులు

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** అధికారంలో ఉన్నా లేకున్నా జగనన్న వెంటే మా పయనం అని ఎస్వీ దంపతులు తెలిపారు. శుక్రవారం విజయవాడలో మాజీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో వైఎస్ జగన్‌కు తిరుగులేని ఆధిక్యం ఉందన్నారు. ఊపిరి ఉన్నంతవరకు తమ రాజకీయ పయంన మీతోనేనని తెలిపారు. అనంతరం జిల్లా రాజకీయ పరిస్థితులపై వారితో ముచ్చటించారు.

## ప్రతిభ కనబరిచిన ఆర్టీసి ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల డిపోలో మే నెలలో అత్యధిక ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందిస్తూ శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ ను డిపోలో నిర్వహించినట్లు డిపో మేనేజర్ గంగాధర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా అత్యధిక ఆదాయం తెచ్చిన కండక్టర్లను, డ్రైవర్లను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు, ప్రోత్సహం ఇవ్వడం జరిగిందని తెలిపారు. మే నెలలో నలుగురు కండక్టర్లు, ఆరు మంది డ్రైవర్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మద్దిలేటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న డిపో మేనేజర్ గంగాధరరావు

## వేలాల ద్వారా రూ.47లక్షల ఆదాయం



మహానంది కార్యాలయంలో వేలాలను నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది క్షేత్రంలో పలు అంశాలకు వేలాలు నిర్వహించగా రూ.47లక్షలు ఆదాయం లభించినట్లు ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం దేవస్థానం కార్యాలయంలో నిర్వహించిన ఈ వేలాలలో భక్తులు సమర్పించిన కొబ్బరి చిప్పలను పోగు చేసుకునే హక్కు కొరకు ధనుంజయ రూ.14లక్షలు, నవగ్రహంల వద్ద దీపారాధన సామాగ్రి విక్రయించుకునే హక్కుకొరకు ఉమా మహేశ్వరయ్య, రూ.33లక్షలు హెచ్‌పాట పాడి దక్కించుకున్నారన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

– ముస్లిం మతపెద్దలతో ఎస్ఐ మల్లిఖార్జున

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సోమవారం ముస్లీంలు బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బండి ఆత్మకూరు ఎస్ఐ మల్లిఖార్జున తెలిపారు. శుక్రవారం బండి ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ లో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ పండుగరోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించాలన్నారు. ప్రభుత్వం గోవధను నిషేదించిందని, సోషల్ మీడియాలో వచ్చే మత ఘర్షణకు సంబంధించిన వార్తలను నమ్మవద్దని సూచించారు. గ్రామాలలో సమస్యలు ఉంటే పోలీస్‌శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అక్బర్, పోలీస్ సిబ్బంది రఫి, వలిలతో పాటు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



ముస్లిం మత పెద్దలకు సూచనలు చేస్తున్న ఎస్ఐ మల్లికార్జున

ఆస్పరి మండలానికి

# సాగు, తాగునీరు అందించాలి : సీపీఎం

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** వేదావతి ప్రాజెక్టు పరిధిలోని ఆస్పరి మండలాన్ని చేర్చి మండలానికి సాగు, తాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆస్పరి మండలం ప్రతి సంవత్సరం కరువు కాటకాలకు నిలయంగా ఉందని, వేలాది మంది ఉపాధి కోసం వలసలు వెళ్తున్నార న్నారు. ఈ సంవత్సరం వర్షాలు పడడం వలన వేదావతి నుండి వందలాది క్యూసెక్కుల నీరు వృథాగా తుంగభద్రనదీలో కలుస్తున్నాయన్నారు. ఇప్పటికైనా కొత్త అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ ఆస్పరి మండలానికి సాగు, తాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు అన్నిరకాల విత్తనాలను 90శాతం సబ్సిడితో అందించాలని, నకిలీ పత్తి విత్తనాలను అరికట్టాలని, రైతులకు సరిపడే ఎరువులను అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి హనుమంతు, మండల నాయకులు రంగస్వామి, మల్లేష్, ఇబ్రహీం, రవి , రామాంజనేయులు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.



సమావశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

# తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్య

– ఒకే కుటుంబంలో ముగ్గురు ఉంటే ఒకరికి ఉచిత విద్య



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ పాఠశాల కరస్పాండెంట్

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** రెండు సంవత్సరాలుగా సామాన్య విద్యార్థులకు ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్దిన నారాయణ ఫ్రైమ్ స్కూలులో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్య, ఒకే కుటుంబంలో ముగ్గురు ఉంటే ఒకరికి ఉచిత విద్యను అందిస్తున్నామని నారాయణ ఫ్రైమ్ స్కూలు కరస్పాండెంట్ నరేషాచారి పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆస్పరి బస్టాండు సమీపంలో ఉన్న నారాయణఫ్రైమ్ స్కూలులో రెండు సంవత్సరాలుగా గురుకుల, నవోదయ పోటీ పరీక్షల్లో ఉత్తమ మార్కులు, సీట్లు సాధించిన పిల్లలను మా పాఠశాలలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు. మా పాఠశాలలో కంప్యూటర్ ఎడ్యూకేషన్ ప్రాజెక్టు ద్వారా విద్యా, గురుకుల, నవోదయకు ప్రత్యేక కోచింగ్, యోగా క్రీడా వంటి వస్తువులు ఉన్నాయని, దూర ప్రాంత విద్యార్థులకు బస్సు, హస్టల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం దీప్తి, చంద్రకళ, లావణ్య, వరలక్ష్మీ, సౌమ్య, గాయత్రి, అంజినమ్మ, శ్రీదేవి, పద్మావతి, నిర్మల, ఈశ్వర్ బాలు, సంజన, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధన కోసం వస్తే పరిష్కరిస్తా

- నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతా
- దండలు... బొకేలు వద్దు
- న్యాయశాఖ మంత్రి ఫరూక్



**నంద్యాల, మేజర్‌న్యూస్:** నంద్యాల నియోజవర్గ సమస్యల సాధన కోసం ప్రజలు వస్తే పరిష్కరిస్తానని న్యాయ మరియు మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ అన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతానన్నారు. తనని కలిసేందుకు వచ్చే అధికారులు, నాయకులు దండులు...బొకేలు తీసుకొని రావద్దని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శాఖ కేటాయించిన తరువాత తొలిసారి శుక్రవారం రాత్రి నంద్యాలకు వచ్చారు. టిడిపి కార్యాలయంలో మొదటిసారి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ముందుగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కలిసి సత్కరించారు. దండలు బొకేలు భారీ సంఖ్యలో తీసుకురావడంతో ఆయన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు వాటికి తీసుకొని రావద్దని సూచన చేశారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తనను కలిసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మన నంద్యాల మన బాధ్యత అనే నినాదంతో నంద్యాల నియోజకవర్గంలోని ప్రజలందరం కలిసి ముందుకు వెళ్దామని ఫరూక్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి, వాహీద్, టీఎన్ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి అస్మద్దిన్, టీడీపి నాయకులు గౌరీ నాథ, శివనాగి రెడ్డి, న్యాయవాదులు ఖలీల్, ప్రసాద రెడ్డి, అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు, కానాల బాబు, కాంట్రాక్టర్ మండ్ల గురప్ప తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### జనార్ధన్‌రెడ్డికి రోడ్డు, భవనాల శాఖ

# కేటాయింపుపై హర్షం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ నాయకులు అత్తార్ ఆరీఫ్ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన బీసీ జనార్ధన్ రెడ్డికి రోడ్లు, భవనాల మౌళిక వసతులు పెట్టుబడుల శాఖా మంత్రిగా నియమించడంపై వారు శుభాకాంక్షలు తెలిపారు. బనగానపల్లె చరిత్రలో మంత్రి పదవి రావడం అంటే ఎంతో హర్షించదగ్గ విషయమని బీసీ జనార్ధన్ రెడ్డి ఎన్నో అవమానాలను భరించి జైలుకు కూడా వెళ్లి వచ్చి కార్యకర్తల వెంట ఉంటూ వారి కష్టాలు తెలుసుకుంటూ ఎన్నో సవాళ్లను ప్రతి సవాళ్లను తీసుకొని మంత్రి పదవి దక్కించుకోవడం ఆయనకే దక్కిందన్నారు. చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు జనార్ధన్ రెడ్డితో అంతే సన్నిహితంగా మెలగడంతోపాటు ఆయనమీద నమ్మకంతో నెల్లూరు, ఒంగోలు పార్లమెంటు ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం ఆ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన బీసీ జనార్ధన్ రెడ్డి సేవలు గుర్తించి మంత్రిగా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, రఫీ, సాబీర్, తదితరులు పాల్గొన్నారు.


ఆరీఫ్‌కు కేక్ తినిపిస్తున్న బీసీ జనార్ధన్ రెడ్డి

### ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసిన

## మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును శుక్రవారం మాజీ జడ్పీటీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు మర్యాపూర్వకంగా కలిశారు. ఎంపీ బస్తిపాటి నాగరాజును శాలువతో సత్కరించి మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా బత్తిన వెంకటరాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతోపాటు పెండింగ్‌లో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌లు విజయం సాధించడంతో వెనుకబడ్డ పత్తికొండ ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటపతి, టీడీపీ మైనార్టీ నాయకుడు మాబాష పాల్గొన్నారు.


ఎంపీ బస్తిపాటి నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం

### అనిత వెంగళపూడికి హోంశాఖ మంత్రి పదవి ఇవ్వడం పట్ల

# హర్షం

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** మంత్రి వర్గంలోఅనిత వెంగళపూడికి హోంశాఖ మంత్రి పదవి ఇవ్వడం పట్ల ఎంఆర్పీఎస్ మండల గౌరవ అధ్యక్షుడు నాగరకన్వి వెంకటేశ్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దళిత మహిళకు హోంశాఖ మంత్రి పదవి కేటాయించి పెద్ద పీఠ వేశారని ఆయన చంద్రబాబునాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞలు తెలిపారు.

## అవుకును అభివృద్ధి పథంలో నడిపిస్తా

### – మంత్రి బీసీ జనార్ధనరెడ్డి


మంత్రి బీసీకి శుభాకాంక్షలు తెల్పుతున్న వెంకటరమణ నాయక్

**అవుకు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బీసీ జనార్ధన్ రెడ్డిని అమరావతిలో తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి సుగాలి వెంకటరమణ నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వెంకటరమణ నాయక్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి పుష్పగుచ్ఛాని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నా విజయంలో కీలకపాత్ర పోషించి నాపై నమ్మకంతో అత్యధిక మెజార్టీ అందించిన అవుకు పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. అవుకు పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి అరుణ్ నాయక్, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి వెంకటరాముడు నాయక్, అవుకు పట్టణ తెలుగుదేశం ముఖ్య నాయకులు తెలుగు కొట్టు, ఐసర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు అభినందనలు తెలిపిన న్యాయవాదులు


మాట్లాడుతున్న న్యాయవాదులు

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు భూ హక్కు చట్టాన్ని రద్దు చేయడంతో కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు సీఎంకు అభినందనలు తెలిపారు. శుక్రవారం బార్ అసోసియేషన్ కార్యాలయం ఎదుట విలేఖరులతో మాట్లాడారు. అంతకుముందు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు క్రిష్ణమూర్తి, రవికాంత్‌ప్రసాద్ మాట్లాడారు. త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్‌ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కేఈ జగదీష్, నాగముని, చౌదరి, ఎల్‌వి.ప్రసాద్, రవి, జయరాజ్, టి.నాయుడు పాల్గొన్నారు.

### ఆర్.అండ్.బి మంత్రిగా బీసీని నియమించడంపై

# టీడీపీ నాయకుల హర్షం


కేక్ కట్ చేస్తున్న టంగుటూరు శీనయ్య

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె నియోజకవర్గంలోని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అభివృద్ధి చెందడానికి అధికారంలోకి రావడానికి అహర్నిషలు కష్టపడినా బీసీ జనార్ధన్ రెడ్డి కష్టాన్ని నారా చంద్రబాబునాయుడు లోకేష్‌బాబులు గుర్తించి ఆర్.అండ్.బిశాఖ మంత్రిగా నియమించడం హర్షించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అద్యక్షులు టంగుటూరి శీనయ్య అన్నారు. శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణంలోని టంగుటూరి శీనయ్య కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలు, బీసీ జనార్ధన్ రెడ్డి అభిమానులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఆర్.అండ్.బి శాఖా మంత్రిగా బీసీ జనార్ధన్ రెడ్డిని నియమించడం సంతోషకరమైన విషయమన్నారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి జనం గుండెల్లో జనార్ధన్ మీద బీసీ కుటుంబం అంటేనే బనగానపల్లె నియోజకవర్గ ప్రజలని భావించి బీసీ జనార్ధన్ రెడ్డి పని చేస్తున్నారని అలాగే ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ సోదరుడు రాజారెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటున్నారని అలాంటి వ్యక్తిని గుర్తించి రాష్ట్రంలో మంత్రి పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనమని టంగుటూరు శీనయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగేందర్ రెడ్డి, బత్తుల భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, అబ్దుల్ ఖాదర్, నాగరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కాసుల జంగంశెట్టి, బచ్చు భాస్కర్, ప్రసాద్, హోటల్ ఎల్లయ్య, దస్తగిరి, జోలాపురం తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

### దేవస్థాన భూముల

## బహిరంగ కౌలు వేలం

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న దేవస్థాన భూములకు బహిరంగ కౌలు వేలం నిర్వహిస్తున్నట్లు ఓంకారం దేవస్థాన కార్యానిర్వహణాధికారి నాగప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 15వ తేది సంతజూటూరు గ్రామంలోని చెన్నకేశవ, ఆంజనేయ దేవస్థానాలకు సంబంధించిన భూములకు లింగాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములకు నేడు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈర్నపాడు గ్రామంలోని ఈశ్వర, చెన్నకేశవ, కోదండరామస్వామి దేవస్థానానికి చెందిన భూములను, బి.కోడూరు గ్రామంలోని చెన్నకేశ్వస్వామి దేవస్థాన భూములకు ఆదివారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం పెద్దదేవళాపురం గ్రామంలోని శ్రీ వరదరాజ, శ్రీ ఆంజనేయ లింగమయ్య స్వామి దేవస్థాన భూములతో పాటు నారాయణాపురం గ్రామంలోని ఆంజనేయస్వామి నారాయణస్వామి దేవాస్థాన భూములకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం శింగవరం, ఓంకారం గ్రామాలలోతో పాటు బండిఆత్మకూరు గ్రామంలో గురువారం కడమలకాల్వ గ్రామాలలో వేలం పాట నిర్వహిస్తున్నామని ఆసక్తి గల రైతులు హిందూ దేవాదాయశాఖ చట్టం ప్రకారం కౌలులో పాల్గొనాలని వారు తెలిపారు.

### యూనియన్ పేరుతో

# సూర్యనారాయణ అడ్డగోలు దోపిడి

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** వాణిజ్య పన్నుల శాఖలో ఉన్న ఉద్యోగ సంఘాల్లో ఒక సంఘం ఏపి సిటి సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ యూనియన్ పేరుతో అడ్డగోలు దోపిడికి పాల్పడ్డారని ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు కమలాకర్, ఉపాధ్యక్షులు మోహన్, సహాయ కార్యదర్శి పుల్లయ్యలు ఆరోపించారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం సూర్యనారాయణను సస్పెండ్ చేసిందని ఆయనకు సహకరించిన కార్యవర్గంలోని ఉద్యోగులను సస్పెండ్ చేయడంతో జైలు పాలు అయ్యారన్నారు. అప్పట్లో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లి ప్రభుత్వానికి దొరకకుండా స్టే తెచ్చుకున్నారన్నారు. యూనియన్ ఉద్యోగుల సస్పెన్షన్‌ను ఏ మాత్రం పట్టించుకోకుండా వదిలేశారన్నారు. ఆయన స్టే తెచ్చుకోవడంతో పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులను ఖర్చు చేశారని, ఆ నిధులు ఎక్కడి నుంచి సమకూరాయో ఉద్యోగులకు, అధికారులకు తెలుసన్నారు. సంఘానికి ఓడి ఫెసిలిటిస్ లేకపోయిన అక్రమంగా చట్టవిరుద్ధంగా పొందారన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి ఫోటోలు దిగి ముఖ్యమంత్రి తనకు అనుకూలంగా ఉన్నారని శాఖలో ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేశానని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిని అంద రూ కలుస్తారని, అందులో సూర్య నారాయణ ఒకరన్నారు. ఉన్నతాధికారులను బెదిరించడం సూర్యనారాయణకు వెన్నతో పెట్టిన ముద్ద అన్నారు. గతంలో ముఖ్యమంత్రిని ఆయన దుర్భాషలాడారని ఆయన గుర్తు చేశారు. చివరకు ఉన్నతాధికారులను ప్రభుత్వం మీద గవర్నర్‌కు ఫిర్యాదు చేసి తన బ్లాక్‌మెయిల్ రాజకీయం ప్రదర్శించారన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాల పట్ల యూనియన్ నాయకులు, ఉద్యోగులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి బదిలీలు సమర్పిస్తున్న తరుణంలో కొత్త నాటఽకాలకు తెర లేపారన్నారు. 2019లో సూర్యనారాయణ భజనతో కాదు బాధ్యత అని అప్పటి ప్రభుత్వాన్ని మంచి చేసుకునే ప్రయత్నం చేశారన్నారు. గత ప్రభుత్వంలోని కీలక మంత్రితో కలసి విజయవాడలోని వర్తకుల వద్ద అక్రమ వసూళ్ళకు పాల్పడుతూ వేధిస్తున్న వ్యవహారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందన్నారు. ముఖ్య మంత్రి ఆయనను దూరం పెట్టాలని కోరారు. కేసులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవా లన్నారు. రెండవ దశ సంస్కరణలో భాగంగా శాఖలో నష్టపోయిన ప్రతి ఉద్యోగిని తిరిగి వారి సొంత డివిజన్ కార్యాలయాలకు బదిలీ చేసే ప్రయత్నం ప్రస్తుత ది సిటి ఎన్‌జిఓ సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.



## పండగలు మతసామరస్యానికి చిహ్నంగా ఉండాలి..ఎస్ఐ



మాట్లాడుతున్న ఎస్ఐ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** పండగలు మతసామరస్యానికి చిహ్నంగా ఉండాలని ఎస్ఐ రమణయ్య సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఈ నెల 17న బక్రీద్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం పీస్ కమిటి సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ హిందు,ముస్లింసోదరులు ఐక్యమత్యంతో మెలగాలన్నారు. పండుగలు ఏవైన అందరు కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ యూనస్, మాజీ సర్పంచ్ అన్సర్ బాషా,చక్రం బీడీ షబ్బీర్,గుత్తినరసింహులు, తొమ్మంద్రు మల్లికార్జున,లక్ష్మణ్‌బాబు,భాస్కర్ రెడ్డి ,హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## 16నుంచి ఒలంపిక్ డే రన్ క్రీడా పోటీలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఒలంపిక్ డే రన్‌ను పురస్కరించుకొని కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16వతేదీ నుంచి 20వతేదీ వరకు 16క్రీడాంశాలలో క్రీడా పోటీలను కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కేఈ జగదీష్‌కుమార్, జి.శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వతేదీన తైక్వాండో, స్విమ్మింగ్, స్కేటింగ్ విభాగాలలో, 18న యోగా, హాకీ, ఉషూ, కరాటే, చెస్, 19న వాలీబాల్, కబడ్డీ, క్యారమ్స్, 20న సాఫ్ట్‌బాల్, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## బదిలీపై వెళ్తున్న బ్యాంకు మేనేజర్‌కు సన్మానం



**పాములపాడు ,మేజర్ న్యూస్ :** మండలంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణబ్యాంక్ మేనేజర్‌నాగేంద్రమ్మ బదిలీ పైన వెళ్తున్న సందర్భంగా శుక్రవారం ఖాతాదారులు, బ్యాంకు అధికారులు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. బ్యాంకు పరిదిలో ఇటీవలకాలంలో చేసిన సేవలను కోనియాడారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో బ్యాంక్ ఖాతాదారులు డిపాజిట్లు పెరిగాయని అన్నారు ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వైష్ణవి, క్యాషియర్ జిలాని, సిబ్బంది మౌలాలి ఖాతాదారులు, శివలక్ష్మి రెడ్డి, గని, సలాం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** నందవరం సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళాన్ని వై.ఎస్.ఆర్ కడప జిల్లా వాస్తవ్యులు చౌడం సదా రమణ మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 75000వేల రూపాయలు మరియు నిత్యాన్నదాన సత్రాలకు 25000వేల రూపాయలు మొత్తం 100000రూపాయలకు ఆలయ అర్చకులకు అందజేశారు. దాతలను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

**చౌడేశ్వరీదేవి పల్లకి సేవ :** శుక్రవారం సందర్భంగా నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో సాయం సమయంలో అమ్మవారి పల్లకి సేవను హాజరైన భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు.

## ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు పరచినందుకు న్యాయవాదుల హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు పరచినందుకు ఆళ్లగడ్డ అడ్వకేట్స్ అసోసియేషన్ తరపున వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆళ్లగడ్డ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్య, కార్యదర్శి శివప్రసాదరావు లు మాట్లాడుతూ న్యాయవ్యవస్థ యొక్క అధికారాలను ల్యాండ్ టైటిలింగ్ అధికారికి కట్టబెడుతూ భూ యజమానుల హక్కులకు పలు రకాలుగా భంగం కలిగించే విధంగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రెండవ సంతకంతో రద్దు పరిచారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని పరిచడం వల్ల న్యాయ వ్యవస్థ యొక్క గౌరవాన్ని పెంచి, భూ హక్కుదారుల, ఇతర ఆస్తులయజమానులకు రక్షణ కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆళ్లగడ్డ అడ్వకేట్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా ఎన్నికైన భూమా అఖిలప్రియ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ కేక్స్ అసోసియేషన్ నుండి సుబ్బరామిరెడ్డి, ఉపాధ్యక్షులు మధు, మురళి బాబు, ఖాజా హుస్సేన్,సుబ్బయ్య,వెంకటేశ్వర్లు,నరసయ్య,రఘురామిరెడ్డి, సుదర్శన్,వెంకటయ్య, గణేష్,గాజుల చందన, శ్రావణి, లత, సువర్ణ, నాగమణి,షర్ఫుద్దీన్,శ్రీనివాసులు,ఓబులేసు,దాదాపీర్,కంబగిరి రాముడు, నరసింహారెడ్డి, విజయ్, గురెడ్డి, తిరుపాల్రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రమణ, చాణక్య, గోల్డ్ జాకీ, అజయ్, బాలరాజు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి..డీఎస్పీ సీతారామయ్య



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సీతారామయ్య

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మిగనూరు డిఎస్పి సీతారామయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పీస్ కమిటీసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మత పెద్దలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీసీతారామయ్య, సీఐలు మోహన్ రెడ్డి, మధుసూదన్‌రావు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, తహసీల్దార్ శేషారెడ్డిలు మాట్లాడుతూ మతాలను గౌరవించుకుంటూ పండుగనునిర్వహించుకోవాలని,శాంతియుతంగా ఆనందోత్సవాలతో మతసామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. చిన్న సంఘటన జరిగినపోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ముస్లిం ల మత పెద్దలు సలహాలు సూచనలు తెలుసుకున్నారు. ప్రశాంత నిలయంగా ఎమ్మిగనూరు ప్రాంతమని తెలిపారు. గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అవగాహన కొరకే పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పండుగను ప్రశాంతంగా జరుపుకొని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈసమావేశంలో మత పెద్దలు హాజీ బడేసాబ్, హుసేన్ పీరా, తురేగల్ నజీర్ అహమ్మద్, యూసఫ్ మౌలానా, అతావుల్ల మౌలానా,సిబతుల్లా మౌలానా,కలిముల్లా, దయసాగర్, మధుబాబు, ఖాసీంబేగ్, ఫరీద్,మల్లెలఆల్‌ఫ్రెడ్‌రాజు,శివకుమార్, నరసింహులు, కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు

-గాజులదిన్నె ప్రాజెక్టులోని బోరు నుంచి నీటి మళ్లింపు

- గోనెగండ్లకు తీరనున్న దాహార్తీ



జీడీపీలోని బోరు నుంచి వచ్చిన నీటిని పరిశీలిస్తున్న నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లలో నెల కొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్ చర్యలు తీసుకుంటున్నారు. అందులోబాగంగా శుక్రవారం గాజులదిన్నె ప్రాజెక్టులో గతంలో వేసిన నీటి బోరును వాడకంలోని తీసుకువచ్చి ఆ నీటిని ఎస్ఎస్ ట్యాంక్‌కు మళ్లించారు. ఈ సందర్భం గా గ్రామ సర్పంచ్ హైమావతి, చంద్రశేఖర్ మాట్లాడుతూ గోనెగండ్లలో గత 18 ఎళ్లుగా నాలుగు రోజులకు ఒక్కసారి నీటి విడుదల జరుగుతుంది. తాగునీటి సమస్యను పరిష్కరించమని పలు మార్లు గ్రామస్థులు అధికారులకు నాయకులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అయితే గత వారంలో ప్రభుత్వ మారడంతో గాజులదిన్నె ప్రాజెక్టులో గతంలో వేసిన బోరును పరిశీలించి గుర్తించి ఆ బోరు నీటిని గ్రామానికి మళ్లించేందుకు ఎస్ఎస్ ట్యాంక్ లో నిలువ చేస్తున్నట్లు వారు తెలిపారు. గత సూడేళ్లుగా ఈ బోరును వినియోగం లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నించినప్పటికి రాజకీయ కారణాల వల్ల తీసుకురాలేక పోయామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం రావడంతో నీటి మళ్లించి గ్రామానికి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. టీడీపీ నాయకులు మళ్లించిన నీటి ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్సాహెబ్, బేతాలబడేసా,రామాంజినేయులు, బాబునాయుడు, సూరహ్మద్, హరి పాల్గొన్నారు.

# ఆస్తుల కోసం పాకులాట.. విద్యార్థుల జీవితాలతో ఆట

(మొదటిపేజి తరువాయి..)

కారణంగా ఇతర పాఠశాలలకు బదిలీ చేయాల్సి ఉంది. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టవద్దన్న ప్రస్తుత ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అభ్యర్థనపై అధికారులు తాత్కలికంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల బదిలీల ప్రక్రియను నిలిపివేసినప్పటికీ వారి భవిష్యత్తు మాత్రం అగమ్యగోచరంగా తయారైంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సిమెంట్‌నగర్ గ్రామంలో పాణ్యం సిమెంట్ కార్మాగారం యాజమాన్యానికి చెందిన 12ఎకరాల భూమిలో ఒక ఎయిడెడ్ పాఠశాలను నిర్మించి అక్కడి కార్మికులు, గ్రామస్తుల సౌకర్యం కోసం 1 నుంచి 10వతరగతి వరకు తెలుగు మీడియంలో, 1వతరగతి నుంచి 5వతరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో తరగతులను నిర్వహిస్తూ వస్తోంది. ఆయా పాఠశాలల యాజమాన్యాలు మారినప్పటికీ ఎయిడెడ్ పాఠశాల మాత్రం గత ఏడాది విద్యాసంవత్సరం పూర్తయ్యే వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తరగతులు కొనసాగాయి. అయితే గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలపై తీసుకున్న నిర్ణయం కారణంగా సిమెంట్ కర్మాగారం గత యాజమాన్యం పాఠశాల భవనాలను, భూమిని ప్రభుత్వానికి అప్పగించి ప్రభుత్వం ఆధ్వర్యంలోనే పాఠశాలను నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎయిడెడ్ పాఠశాలకు చెందిన ఆస్తులు ప్రభుత్వపరంగా కావడంతో వెంటనే ప్రభుత్వమే అక్కడ పాఠశాలను నిర్వహించడం ప్రారంభించింది. అందుకోసం 24మంది ఉపాధ్యాయులను అక్కడ నియమించింది. ఈ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సుమారు 600మంది విద్యార్థులు ఏడాది కాలం విద్యను అభ్యసించారు. అయితే 2022లో సిమెంట్ కర్మాగారం యాజమాన్యం మారడం, కర్మాగారాన్ని పునఃప్రారంభించిన తర్వాత 2023 నుంచి సదరు పాఠశాల ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. వారి ప్రయత్నాలు సఫలీకృతం కావడంతో 2024 మార్చి రెండవ వారంలో భూములు, భవనాలు తమకే చెందేలా జీవో 19, 20, 21లను సాధించింది. అప్పటి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఓ వైసీపీ నాయకుడి ఆధ్వర్యంలో ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందే ప్రభుత్వం నుంచి ఈ జీవోలను సాధించుకున్నారు. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ నిలిచింది. తాజాగా ఈ పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు బదిలీ చేయాల్సిన సమయం రావడంతో పాఠశాలల విద్యార్థుల తల్లింద్రులు ఆందోళన చెందారు. అదే మరో ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నప్పటికీ గదుల కొరత కారణంగా ఈ విద్యార్థులకు అక్కడ సదుపాయం కల్పించడం సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. దీని కారణంగా విద్యార్థులను సిమెంట్‌నగర్ సమీపంలోని బేతంచెర్ల పట్టణానికి లేదా మరో గ్రామానికి విద్యార్థులను సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి ఖచ్చితం కావడంతో విద్యాశాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ విషయాన్ని సిమెంట్ నగర్ గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడంతో ఆయన విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఏర్పాటై కార్యక్రమాలను యధావిధిగా నిర్వహించేంత వరకు సిమెంట్‌నగర్ పాఠశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని ఇప్పుడే ప్రకటించిందని, ఆయన బాధ్యతలు తీసుకున్న తర్వాత తాను వారితో చర్చించి పైన ఆదేశాలు తీసుకవస్తానని విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించారు. దాంతో సమస్యకు తాత్కలికంగా ఉపశమనం లభించినా భవిష్యత్తులో ఏం జరుగుతుందోనన్న ఆందోళన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొని ఉంది. రూ.20కోట్ల విలువైన 12ఎకరాల స్థలం కోసం విద్యార్థుల భవిష్యత్తును ఇరకాటంలో పెట్టారని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని సిమెంట్‌నగర్‌లోనే పాఠశాల నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నంద్యాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు

**ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ చికిత్సకు మంచి ఫలితాలు: డాక్టర్ మాధవ్**
**ఆధునిక విధానాలతో తుంటికీలు మార్పిడి శస్త్ర చికిత్సలకు మంచి ఫలితాలు: డాక్టర్ ఉదయ కృష్ణ**



వైద్య సదస్సులో ప్రసంగిస్తున్న క్యాన్సర్ నిపుణులు డాక్టర్ మాధవ్ దంతాల



వైద్య సదస్సులో ప్రసంగిస్తున్న కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఉదయ్ మైనేని

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సోమాజిగూడ యశోదఆసుపత్రి సహకారంతో,స్థానిక హోటల్ సమావేశ ప్రాంగణంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ నిర్వహణలో జరిగిన సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించగా, డాక్టర్ ఉదయ్ కృష్ణ మైనేని "తుంటికీలు మార్పిడి శస్త్ర చికిత్స ఆధునిక విధానాలు" అన్న అంశంపై, డాక్టర్ మాధవ్ దంతాల "బ్లడ్ క్యాన్సర్ ఆధునిక చికిత్సలు" అన్న అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్య విద్యా సదస్సుల నిర్వహణ ద్వారా వైద్యులకు వైద్యంలో నిరంతరం ప్రపంచంలో వస్తున్న ఆధునిక విధానాల గురించి తెలియజేయడం జరుగుతుందని తద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు.యశోద ఆసుపత్రి క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ మాధవ్ దంతాల మాట్లాడుతూ ప్రాథమిక దశలో గుర్తించిన క్యాన్సర్లకు చక్కటి సత్ఫలితాలు ఉంటాయని అందువలన క్యాన్సర్‌కు సంబంధించిన అవగాహన ప్రజలలో పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ ఉదయ కృష్ణ మైనేని మాట్లాడుతూ అత్యంత క్లిష్టమైన తుంటికీలు సమస్యలతో బాధపడేవారికి పూర్తి తుంటికీలు మార్పిడి నూతన విధానాల ద్వారా విజయవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సహదేవుడు,నంద్యాల ఐఎంఏ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 18 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చదరంగం జట్టు ఎంపిక పోటీలు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీన సంజీవ నగర్‌లో సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ ఆవరణలో 11 సంవత్సరాల లోపు బాల బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి తెలిపారు.ఈనెల 16 వ తేదీ లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని కోరారు.ఇతర వివరాలకు 9010451585సంప్రదించాలన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి



**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలోని ముస్లిం సోదరులు ఈనెల 17 న జరిగే బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టౌన్ సీఐ రమేష్ బాబు సూచించారు.శుక్రవారం టౌన్ పి.ఎస్ఆవరణలో జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూహిందూ..ముస్లింలు ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బ తినకుండా వ్యవహరించా లన్నారు. బక్రీద్ పండగ రోజున గోవధను నిషేధిస్తూ గత రెండు సంవత్సరాల క్రితమే తీర్మానం చేయడం జరిగిందని సిఐ రమేష్ బాబుతెలిపారు. పండుగలు మతసామరస్యానికి చిహ్నంగా ఉండాలన్నారు. పట్టణ ఎస్ఐ నగిన, పీస్ కమిటీ నాయకులు అమిర్ భాష, అల్లా బకాష్, బద్రి సుధాకర్ రెడ్డి, వినోద్ కుమార్, రామకృష్ణారెడ్డి, పీస్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో రక్త దాతలకు మెమోంటో అందజేత



కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో తీసుకుంటున్న ఎస్ఐ వెంకటరెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రెడ్‌క్రాస్ సొసైటీ అధ్వర్యంలో శుక్రవారం రక్తదాతలకు కర్నూల్ జిల్లా కలెక్టర్ డా.సృజన మెమొంటో అందజేశారు. కర్నూల్ నగరంలో బ్లడ్ డోనర్స్ డే వేడుకలు రెడ్ క్రాస్ సొసైటీ అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో కర్నూలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారిని ఆళ్లగడ్డ కు పిలిపించి బ్లడ్ డోనర్స్ క్యాంప్ నిర్వహించి పోలీసు సిబ్బంది చే బ్లడ్ సేకరించడం జరిగింది. ఈ బ్లడ్ డోనర్స్ క్యాంప్ ఆళ్లగడ్డ టౌన్ ఎస్సై కే పి బి వెంకటరెడ్డి సమర్థవంతంగా నిర్వహించడంతో బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా కర్నూలులో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ గోవింద రెడ్డి ఆధ్వర్యంలో దాతలకు మరియు, బ్లడ్ డోనర్స్ క్యాంపు నిర్వహించిన వారికి కర్నూలు జిల్లా కలెక్టర్ డా. జి. సృజన చేతుల మీదుగా మెమంటో మరియు అప్రిసియేషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు.

# సర్పంచ్ పదవికి రాజీనామా



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఓర్వకల్లు గ్రామానికి చెందిన నాగేశ్వరమ్మ సర్పంచ్ ఉప సర్పంచ్ 2వవార్డు మెంబెర్ పదవులకు రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని శుక్రవారం ఎంపీడీవో డి మల్లేశ్వరి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను వార్డు మెంబర్గా వైసీపీ పార్టీ తరఫున గెలిపించిన ఓర్వకల్లు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామానికి సేవ చేసే అదృష్టం కలిగించి నాకు సహకరించిన గ్రామ ప్రజలకు అధికారులకు వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ సిబ్బంది నాకు సహకరించారని నా వ్యక్తిగత కారణాల రీత్యా ఓర్వకల్లు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్ పదవులకు రాజీనామా చేశానని తెలియజేశారు.

# బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



**పాములపాడు ,మేజర్ న్యూస్ :** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని పాములపాడు ఎస్ఐ అశోక్ అన్నారు. శుక్రవారం ముస్లిం మరియు విశ్వ పరిషత్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఒకరి మతాలను ఒకరు గౌరవించుకుం టూ ఏ పండగ వచ్చిన ఒకరికి ఒకరు సహకరించుకుంటూ, శాంతి యుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకొని మత సామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. చిన్న సంఘటన జరిగినా పోలీసులకు, డయ ల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ముస్లిం మత పెద్దల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు కాసిం సాహెబ్, సుభహాన్ మౌలానా, ఆరిఫ్ మౌలానా, అన్వర్, రసూల్, మౌలాలి, నభిసా ఇస్మాయిల్, విశ్వ పరిషత్ సభ్యులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహం ధ్వంసం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని నన్నూరు గ్రామ పరిధిలోని జగనన్న కాలనీ దగ్గర ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని.ఆ ప్రాంతాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నామని శుక్రవారం ఓర్వకల్లు ఎస్.ఐ.రాజారెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన అంగన్వాడీలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని అన్ని గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు శుక్రవారం నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్యలను మర్యాదపూర్వకంగా కలిశారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే వారి సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాటను గుర్తు చేశారు అనంతరం శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు ఈ కార్యక్రమంలో శివలక్ష్మి, రమణాబాయి, లింగమ్మ, మద్దమ్మ, శ్రీలత,పద్మ పాల్గొన్నారు.

# లబ్ధిదారులతో టీడీపీ నాయకుల సంబరాలు




లబ్ధిదారులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఐదు పథకాలపై సంతకాలు చేశారని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండలం మాధవరం టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంపిణీ చేస్తూ, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీ, 2వ సంతకం ల్యాండ్ టైటిలింగ్‌యాక్టు రద్దు, 3వ సంతకం వృద్ధులకు రూ.4వేలకు పెంపు, 4వ సంవత్సరం అన్న క్యాంటిన్ల పునరుద్ధరణ, 5వ సంతకం స్కిల్ డెవలప్‌మెంట్ చేశారన్నారు. ఈ పథకాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పథకాలతో చాలామందికి లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజినల్ వ్యాధులు సోకకుండా చర్యలు

**మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** ప్రస్తుతం సీజినల్ వ్యాధులు, దోమలు ప్రభలే సీజన్ కావడతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కేజీవీస్కూల్, మోడల్ స్కూల్, బీసీ బాలికి హస్టల్ నందు దోమల నివారణ మందును పిచికారి చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవాని కోరారు. ప్రతినాలుగు రోజులకు ఒక్క సారి నిలువ ఉన్న నీటిని శుభ్రం చేసకోవాలని, రాత్రి పూట ఇండ్లలోకి దోమలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలకు, వృద్ధులకు మలేరియ, టైఫాయిండ్, డెంగ్యూ, ఇతర సీజినల్ వ్యాధులు ప్రమాకరమైన జ్వారాలు రాకుం మందుజాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో దోమలు ప్రభలకుండా గ్రామా పంచాయతీ అధికారులు దోమల నివారణ కోసం డ్రైనిజి కాలువలలో వీదులలో మందును పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వి హనుమంతు, పరమేష్, ఆశావర్కర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు మంత్రి బీసీ బనగానపల్లెకు రాక

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆశిస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్యులుగా పదవీ ప్రమాణం చేసి తొలిసారిగా బనగానపల్లె నియోజకవర్గానికి అనగా శనివారం సాయంత్రం 4గంటలకు విచ్చేయుచున్నారు. కావున మనం అందరూ కలిసి మన నేతకు ఎదురేగి బనగానపల్లె కర్నూలు రహదారిలో వున్న గోవిందిన్నె గ్రామం దగ్గర అపూర్వ ఘనస్వాగతం పలకడానికి మనం అందరం కలిసి వెళ్లవలసినదిగా పేరు పేరున కోరడమైనది.

# అధికారులతో ఎమ్మెల్యే కోట్ల సమీక్ష సమావేశం



అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ మండల అధికారులతో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి డోన్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఆయా శాఖ అధికారులు ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై పలు శాఖల అధికారులతో వివరాలను సేకరించారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో అధికారులు ప్రజలతో మమేకమై అభివృద్ధిని చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎన్‌డియే ప్రభుత్వానికి అండగా నిలిచి ఎమ్మెల్యేగా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటామని పేర్కొన్నారు. అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి ప్రజల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. త్వరలో ఆయా ప్రభుత్వ శాఖలపై మరోసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తానన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ మహేశ్వరరెడ్డి, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలి
### – కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. శుక్రవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఫోటో వీడియో జర్నలిస్ట అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నగరూరు రాఘవేంద్ర, జిల్లా అధ్యక్షుడు మీసాల రామస్వామి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శాంతిరాం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు, కేవీ సుబ్బారెడ్డి కళాశాలల అధినేత కెవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ జర్నలిస్టుల పట్ల వినయవిధేయతలతో కనబరచాలని, వారికి సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు నావంతుగా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు జయమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీ గంగాధర్‌రెడ్డి, ఆర్య హాస్పిటల్ డాక్టర్ మనోజ్, శాంతిరాం హాస్పిటల్ డాక్టర్స్ దిలీప్, లక్ష్మీమాన్య, జర్నలిస్టులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, చెన్నయ్య, ఎన్.కె.మధు, రమేష్, కిషోర్ పాల్గొన్నారు.

# ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి తాట తీయండి

### ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబును కలిసిన సిఐ, ఎస్సైలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి తాటతీయాలని, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎవ్వరైనా, మా పార్టీ నాయకులైనా సరే ఉపేక్షించవద్దని, ప్రజల శాంతిభద్రతలే మాకు ముఖ్యమని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు వెల్దుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బీవీ.మధుసూదనరావు, ఎస్సై యు.సునీల్‌కుమార్‌లకు ఆదేశించారు. పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన కేఈ.శ్యాంబాబును శుక్రవారం వెల్దుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బీవీ.మధుసూదనరావు, ఎస్సై యు.సునీల్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు.



ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబును కలిసిన సిఐ, ఎస్సై

# బైరెడ్డిని కలసిన ఏవి సుబ్బారెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి తండ్రి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని టీడీపీ సీనియర్ నేత ఏవి సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ నుంచి పోటీ చేసిన శబరి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కలసి ఆయన అభినందించారు.



బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని కలసిన ఏవి సుబ్బారెడ్డి

# మార్కెట్ యార్డు చైర్మెన్ రాజీనామా



దేరెడ్డి మహేశ్వరరెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో నామినేటెడ్ పదవులను ప్రభుత్వం రద్దు చేసింది. ముందుగా నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారి నుంచి రాజీనామాలను తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. తాజాగా నామినేటెడ్ పదవులను రద్దు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ క్రమంలో నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు రాజీనామాలను చేస్తున్నారు. అందులో భాగంగా మార్కెట్ యార్డు చైర్మెన్ దేరెడ్డి మహేశ్వరరెడ్డి రాజీనామా చేశారు. మార్కెట్ యార్డు అధికారులు డైరెక్టర్ల నుంచి రాజీనామాలను తీసుకుంటున్నారు. మొత్తం 15 మంది డైరెక్టర్లలో సుమారు పది మంది రాజీనామాలను సమర్పించారు. మిగిలిన డైరెక్టర్లు శనివారం రాజీనామాలు సమర్పించే అవకాశాలు ఉన్నాయి. ముందుగా చైర్మెన్ రాజీనామాను ఉన్నతాధికారులకు పంపించారు. గత ఏడాది జనవరి 18న వైసీపీ ప్రభుత్వం దేరెడ్డి మహేశ్వరరెడ్డిని చైర్మెన్‌గా నియమించడంతో ఆ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. ఏడాదిన్నరకే ప్రభుత్వం మారడంతో ఆయన రాజీనామా చేశారు.

# టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

### – పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



స్వీట్లు పంచుకుంటున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మెగా డీఎస్సీపై, అవ్వతాతలకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలపై తొలి సంతకం చేసినందుకు సీఎంకు అవ్వతాతలు, నిరుద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం గౌరు చరితారెడ్డి క్యాంపు కార్యాలయంలో అవ్వతాతలు, నిరుద్యోగులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు పంచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చదువుకునన నిరుద్యోగులు ఎన్నో పోరాటాలు చేసినా మెగా డీఎస్సీ ప్రకటించకపోవడం దారుణమన్నారు. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు.

### మండల అభివృద్ధికై
# ప్రణాళికలు సిద్ధం చేయండి: ఎమ్మెల్యే జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో నెలకొన్న సమస్యలను శాఖల వారిగా గుర్తించి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలను అధికారులు సిద్ధం చేసి ఉంచాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. పలు శాఖల అధికారులు వారి పనితీరుపై వివరణ ఇచ్చారు. జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో కొన్ని సమస్యలున్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. గతంలో టీడీపీ హయాంలో నిర్మించుకున్న గృహాలకు, మినీ గోకులం షెడ్లకు బిల్లులు రాలేదని అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. లింగాపురంతో పాటు మండలంలో పలు గ్రామాల్లో మురుగు కాలువలు లేకపోవడంతో గ్రామాలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. గిరిజన గూడాల్లో ఉన్న గిరిజనులకు ఆధార్ కార్డులు లేకపోవడంతో సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ కొత్తపల్లి మండలం మారుమూల మండలమని ఈ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. మాండ్ర శివానందరెడ్డి సహకారంతో తాను ఎన్నికల ప్రచారాన్ని ఈ మండలం నుంచే ప్రారంభం చేశామన్నారు. ఈ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో పర్యటించినపుడు పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. శివపురం వద్దగల పెద్దవాగు వద్ద వంతెన నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి తమకు పంపాలన్నారు. గిరిజన గూడాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కొత్త మాడుగుల వద్ద ఆగిపోయిన శుద్ధజల కేంద్రాన్ని పూర్తిచేసి అన్ని గ్రామాలకు త్రాగునీటిని అందిస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వ పాలన గతితప్పి అభివృద్ధి జరుగలేదన్నారు. రాష్ట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి అన్ని సమస్యలు పరిష్కరిస్తా మన్నారు. వర్షాకాలం కావడంతో వైద్య సిబ్బంది పలు, శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్, ఎంఈఓ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



సమావేశానికి హాజరైన అధికారులు